5కే రన్‌ను విజయవంతం చేయాలి : కలెక్టర్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, ఏప్రిల్ 10 : ఓటరు చైతన్యంపై ఈ నెల16న నిర్వహించే 5కే రన్‌ను విజయవంతం చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్లు రాధికాగుప్తా, వెంకట్‌రెడ్డి, జిల్లాయు వజన, క్రీడల అధికారి అశోక్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఓటరూ ఓటు వేసేలా చైతన్యం తీసుకువచ్చేందుకే 5కే రన్‌ను జేఎన్ స్టేడియం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రన్‌ను విజయవంతం చేయాలని కోరారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్..

హనుమకొండ : తాగునీటి సరఫరాపై హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతికుమారి బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్లు రాధికాగుప్తా, వెంకట్‌రెడ్డి, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 'మన ఊరు-మనబడి'లో జిల్లాలోని పలు పాఠశాలల్లో చేపట్టిన పనులు, బిల్లుల చెల్లింపు, ఇంకా చేపట్టాల్సిన పనులపై కలెక్టర్ సీఎస్‌కు వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలల వివరాలను తీసుకోవాలని, 'మన ఊరు-మనబడి'లో అసంపూర్తి పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. డీఆర్డీవో నాగపద్మజ, డీసీఎస్‌వో వసంతలక్ష్మి, జిల్లా మేనేజర్ మహేందర్, డీపీవో లక్ష్మీ రమాకాంత్, సీపీవో సత్యనారాయణరెడ్డి, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, గ్రేటర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, డీఈవో అబ్దుల్ హై పాల్గొన్నారు.

నర్సంపేటలో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

నర్సంపేట, ఏప్రిల్ 9: నర్సంపేట పట్టణంలోని నెహ్రూనగర్‌లో తాగునీటి కోసం మహిళలు బుధవారం రోడ్డెక్కారు. మిషన్ భగీరథ పైపులు పగిలాయని ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీలో ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన తెలిపారు. అధికారులు స్పందించి నల్లా కనెక్షన్లు ఇచ్చి తాగునీటి కొరత తీర్చాలన్నారు. కాలనీవాసులు శ్రీదేవి, సునీత, పద్మ, రమ్య, అన్నపూర్ణ, రమ, రాధ, మౌనిక పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

రవికుమార్‌కు కేక్ తినిపిస్తున్న నాయకులు

ఖిలావరంగల్, ఏప్రిల్ 10: శివనగర్‌లో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ జన్మదిన వేడుకలను బుధవా రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువత, ఆయన అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకుడు రాణాప్రతాప్, తూర్పు నియోజకవర్గంలోని జీడబ్ల్యూఎంసీ డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సంరక్ష' ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరం

ప్రజలకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 10: వరంగల్ కొత్తవాడ గోపాలస్వామి గుడి జంక్షన్ వద్ద సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత డయాబెటిక్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి మధుమేహ వ్యాధి పరీక్షతో పాటు బీపీ, ఈసీజీ పరీక్షలు చేశారు. అలాగే అవసరం ఉన్నవారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 10: వరంగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష విధించారని ట్రాఫిక్ సీఐ కె.శ్రీధర్ తెలిపారు. వరంగల్ ఎస్ఆర్‌నగర్‌కు చెందిన సురేందర్ వెంకట్రామ జంక్షన్ వద్ద మద్యం తాగిన వ్యక్తిని అదుపులో తీసుకుని, బుధవారం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి అతడికి మూడు రోజుల జైలుశిక్ష విధించగా, మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

పర్వతగిరి, ఏప్రిల్ 10: అన్నారం షరీఫ్ గ్రామంలో లారీలో అక్రమంగా తరలిస్తున్న 300 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి పక్కా సమాచారంతో పట్టుకున్నారు. నెక్కొండ మండలం బంజరపల్లి భద్రకాళీ రైస్ మిల్లు నుంచి బియ్యాన్ని మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తికి తరలిస్తుండగా, లారీని పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఆర్ఎస్సై శరత్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. దాడుల్లో ఏఎస్సై రవీందర్‌రెడ్డి, పీసీలు రాజు, నరేశ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఏర్పాట్ల పరిశీలన

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 10: రంజాన్ పర్వదినం సందర్భంగా మట్టెవాడ ఈద్గా వద్ద ట్రాఫిక్ ఏర్పాట్లను లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు బుధవారం పరిశీలించారు. వేలాది మంది ప్రార్థనలు చేసుకునే ఈద్గా వద్ద శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మతపెద్దలతో ఏసీపీలు సత్యనారాయణ, నందిరాంనాయక్ చర్చించారు. ప్రార్థనలు జరిగే సమయంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఇతర అంశాలపై తగిన సలహాలు, సూచనలు చేశారు.

బీటీ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి

- 160 రోడ్ల నిర్మాణానికి కేసీఆర్ సర్కార్ రూ. 200 కోట్ల నిధుల మంజూరు
- టెండర్లు పూర్తయినా పనులు చేపట్టని కాంగ్రెస్
- 12, 13న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, ఏప్రిల్ 10: నర్సంపేట నియోజకవర్గంలో బీటీరోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో రోడ్లను నిర్మించి రవాణా రంగాన్ని మరింత మెరుగుపర్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం రూ. 200.51 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గంలోని 160 గ్రామాలను అనుసంధానం చేస్తూ 80 బీటీరోడ్ల నిర్మాణానికి సీఆర్ఆర్, ఎంఆర్ఆర్, పీఎంజేఎస్‌వై గ్రాంట్ల కింద నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఈ పనులకు టెండర్లు, అగ్రిమెంట్లు పూర్తయ్యాయని వివరించారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఆయా గ్రామాల్లో కంకర పనులు 90 శాతం పూర్తి చేశారన్నారు. మిగిలిన పనులను పూర్తి చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని ప్రశ్నించారు. ప్రధానంగా నల్లబెల్లి మండలంలో 14 బీటీరోడ్లతోపాటు డివిజన్‌వ్యాప్తంగా జీవో నంబర్ 447ను అనుసరించి, 18 బీటీ రోడ్లకు సీఆర్ఆర్ గ్రాంటు నిధులు రూ. 23 కోట్లు, జీవో నంబర్ 260తో 25 బీటీ రోడ్లకు రూ. 32.56 కోట్లు, జీవో నంబర్ 396 అనుసరించి 13 బీటీ రోడ్లకు రూ. 40.13 కోట్లు, జీవో నంబర్ 242తో 24 బీటీరోడ్ల నిర్మాణానికి రూ. 37.42 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ పనులన్నింటికీ టెండర్లు, అగ్రిమెంట్లు పూర్తయ్యాయని చెప్పారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వెంటనే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి త్వరగా పనులు పూర్తి చేయించాలని పెద్ది డిమాండ్ చేశారు.

దొంతి ప్రజలకు స్పష్టత ఇవ్వాలి

ప్రధానంగా నర్సంపేట నియోజకవర్గానికి సంబంధించిన రవాణా రంగంలో ఇరిగేషన్ శాఖ ద్వారా మంజూరైన రూ. 43.46 కోట్లతో పాటు పీఎంజేఎస్‌వై గ్రాంటు నిధులు రూ. 24 కోట్లకు సంబంధించిన పనులను రద్దు చేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినట్లు వివిధ పత్రికల్లో కథనాలు వెలువడ్డాయని, ఈ విషయంపై దొంతి ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. అభివృద్ధి చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకట్ట వేయడం శోచనీయమన్నారు. నియోజకవర్గానికి మంజూరైన రోడ్ల నిర్మాణ పనులను వెంటనే చేపట్టకుంటే ఈ నెల 12,13న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల కోడ్‌కు భంగం కలుగకుండా గ్రామాల్లో పూలతో నిరసన కార్యక్రమాలు చేపడుతామని పెద్ది హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ప్రవీణ్‌గౌడ్, గందె శ్రీనివాస్‌గుప్తా, కోటిలింగాచారి, మాజీ సర్పంచ్ రాజారాం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ కానుకలు

రంజాన్ పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండలకేంద్రంలోని తన నివాసంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలు, అన్ని మతాల ప్రజలకు సమ న్యాయం చేసిందని పెద్ది అన్నారు. పండుగల సమయంలో మతాలకతీతంగా నిరుపేదలకు దుస్తులతోపాటు ప్రత్యేక కానుకలు అందించిందని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పండుగల వేళ ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీ సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

మాదిగలను అణిచివేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

హనుమకొండ, ఏప్రిల్ 10 : మాదిగలు రాజకీయంగా ఎదగకుండా అణిచివేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో బుధవారం మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వెంకటరత్నం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలన్నారు. పూటకో పార్టీ మార్చి మాదిగల పదవులను దోచుకుంటున్న కడియం శ్రీహరి కూతురికి టికెట్ ఇవ్వడం మాదిగల ఉనికిని దెబ్బతీసే కుట్ర అని, మాదిగలంతా ఏకమై బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మాదిగ హనుమకొండబార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం రమేశ్‌బాబు, స్పోర్ట్స్ సెక్రటరీ చిరంజీవి, వరంగల్ సెక్రటరీ గోపికారాణి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కాజీపేట, ఏప్రిల్ 10 : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కాజీపేట ట్రాఫిక్ సీఐ నాగబాబు సూచించారు. పట్టణంలోని చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాంచారు. ఆటోలను ఇష్టారాజ్యంగా నిలిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్సై ఉమాకాంత్, ఆర్ఎస్సై నాగరాజు పాల్గొన్నారు.

కేంద్ర పోలీస్ బలగాల కవాతు

హసన్‌పర్తి, ఏప్రిల్ 10: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని జయగిరి, అనంతసాగర్, మడిపల్లి, దేవన్నపేటలో కేంద్ర పోలీస్ బలగాలు బుధవారం కవాతు నిర్వహించాయి. ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు ఈ కవాతు నిర్వహించినట్లు హసన్‌పర్తి సీఐ సురేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు అశోక్‌కుమార్, సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

మరణంలోనూ వీడని బంధం

- ఇద్దరిని కబలించిన రోడ్డు ప్రమాదం
- కారును బైక్ ఢీకొట్టిన ఘటనలో ప్రాణ స్నేహితుల మృత్యువాత
- సుబేదారి సిగ్నల్ పాయింట్ వద్ద ఘటన

వహీద్ అలీ, అష్రఫ్ హుస్సేన్(ఫైల్)

కాజీపేట/సుబేదారి, ఏప్రిల్ 10 : సుబేదారిలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణ స్నేహితులు మృతి చెందారు. చేతికి అందివచ్చిన కొడుకులు మృత్యువాత పడిన ఘటన రెండు కుటుంబాల్లో విషాదం మిగిల్చించి. వివరాల్లోకి వెళ్తే.. కాజీపేట పట్టణానికి చెందిన సయ్యద్ వహీద్ అలీ (22), సయ్యద్ అష్రఫ్ హుస్సేన్ (23) చిన్నప్పటి నుంచే ప్రాణస్నేహితులు. రంజాన్ మాసం కావడంతో మంగళవారం కాజీపేటలో జరిగిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఇంతలో హనుమకొండకు చెందిన మరో స్నేహితుడు ఫోన్ చేయడంతో ఇద్దరూ ద్విచక్ర వాహనంపై బయలు దేరారు. సుబేదారి సిగ్నల్ పాయింట్ సమీపంలో వీరి ద్విచక్రవాహనం రెవెన్యూ కాలనీ నుంచి వడ్డేపల్లికి వెళ్తున్న కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో వహీద్ అక్కడికక్కడే మృతి చెందిగా, తీవ్ర గాయాలైన అష్రఫ్‌ను చికిత్స కోసం దవాఖానకు తరలిస్తుండగా మృతిచెందాడు. ట్రాఫిక్ సీఐ నాగబాబు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సీపీ

సుబేదారి, ఏప్రిల్ 10 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పిలునిచ్చారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగం-అనర్థాలపై రూపొందించిన వాల్ పోస్టర్‌ను సీపీ బుధవారం హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో ఆవిష్కరించారు. మత్తు పదార్థాలను విక్రయించే వారి వివరాలను పోలీసులకు అందించాలని కోరారు. గంజాయి రహిత పోలీసు కమిషనరేట్ కోసం సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ట్రైనీ ఐపీఎస్ శుభంనాగ్, నార్కోటిక్స్ బ్యూరో ఏసీపీ సైదులు, సీసీఆర్‌బీ ఏసీపీ డేవిడ్‌రాజ్ పాల్గొన్నారు.

ఈద్గాను సందర్శించిన సీపీ..

రంజాన్ పండుగ సందర్భంగా సీపీ హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గాను సందర్శించారు. ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు జరుపుకునేలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డికి సూచించారు.

రోడ్డు ప్రమాదంలో సెక్యూరిటీ గార్డు మృతి

మడికొండ, ఏప్రిల్ 10: రోడ్డు ప్రమాదంలో సెక్యూరిటీ గార్డు మృతి ఘటన కడిపికొండ బ్రిడ్జిపై జరిగింది. మడికొండ ఎస్సై రాజబాబు కథనం ప్రకారం.. కడిపికొండ రాజీవ్ గృహకల్పలో నివాసముంటున్న ఎండీ బషీరొద్దీన్ ప్రైవేటు సంస్థలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం కడిపికొండ నుంచి కాజీపేట వైపు స్కూటీపై వెళ్తుండగా కడిపికొండ బ్రిడ్జిపై వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొంది. దీంతో బషీరొద్దీన్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని మడికొండ పోలీసులు పరిశీలించారు. మృతుడి భార్య సుబేద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు

పరకాల, ఏప్రిల్ 10 : ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రవిరాజు పేర్కొన్నారు. గీసుకొండ మండలం రాంపురం గ్రామానికి చెందిన రడం భరత్ ఈ నెల 7న కోనాయిమాకులలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభ నిర్వహణకు అనుమతి తీసుకున్నాడు. కాగా, సదరు వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడు కాదని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడంటూ కాంగ్రెస్ నేత చాడ కొమురారెడ్డి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నారాయణకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు భరత్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు జామాయిల్ తోట దగ్ధం

ఆత్మకూరు, ఏప్రిల్ 10 : విద్యుత్ తీగలు తగిలి రెండెకరాల జామాయిల్ తోట దగ్ధమైన ఘటన తిరుమలగిరి గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన బూర పద్మ రెండెకరాల్లో సాగు చేస్తున్న జామాయిల్ తోట కరెంటు తీగలు కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరింది.

వడదెబ్బ తో రైతు మృతి

మోహన్(ఫైల్)

నర్సంపేటరూరల్, ఏప్రిల్ 10: వడదెబ్బతో రైతు మృతి చెందిన ఘటన ముగ్దంపురంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బదావత్ మోహన్(56)కు గ్రామ శివారులో రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో మక్కజొన్న పంట సాగు చేశాడు. రెండు రోజులుగా మక్కజొన్న కంకులు తెంపే పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో మోహన్‌కు వడదెబ్బ తగిలింది. దీంతో అతడు వాంతులు, విరోచనాలతోపాటు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. బుధవారం కుటుంబ సభ్యులు నర్సంపేటకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మోహన్‌కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

గ్రూప్ పరీక్షల కోసం ఉచిత కోచింగ్

ఖిలావరంగల్, ఏప్రిల్ 10: గ్రూప్స్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న షెడ్యూలు కులాల నిరుద్యోగ యువతకు ఈ నెల 1న ఎల్బీ కళాశాలలో ఉచిత కోచింగ్ ప్రారంభం అవుతుందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. కోచింగ్ తీసుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9346374583 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి పారిశుధ్య కార్మికులకు ఒంటి పూట విధులు

వరంగల్, ఏప్రిల్ 10 : ఎండల తీవ్రత కారణంగా గ్రేటర్ పారిశుధ్య కార్మికులకు గురువారం నుంచి ఒంటి పూట విధులు అమలు చేస్తున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఉదయం 5 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విధులు నిర్వర్తించాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సీఎంహెచ్‌వో రాజేశ్‌ను ఆదేశించారు.

మహనీయుల ఔన్నత్యం చాటిచెప్పేలా విగ్రహాల ఏర్పాటు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 10 : మహనీయుల ఔన్నత్యం చాటిచెప్పేలా విగ్రహాల ఏర్పాటు ఉంటుందని కేయూ వీసీ తాటికొండ రమేశ్ అనారు. ఆర్ట్స్ కాలేజీలోని సెంట్రల్ లైబ్రరీ ఎదుట బుద్ధవిగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ పుల్ల రమేశ్, కేయూ అభివృద్ధి అధికారి వాసుదేవరెడ్డి, బుద్ధ విగ్రహదాతప్రవీణ్ పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది ప్రమాదాలకు లోనుకావద్దు

శాయంపేట, ఏప్రిల్ 10 : విద్యుత్ సిబ్బంది ప్రమాదాలకు లోనుకాకుండా పని చేయాలని పరకాల ఏడీఈ దేవేందర్‌నాయక్ అన్నారు. మండలంలోని ప్రగతిసింగారం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ ప్రమాదాల నివారణపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధి, వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని, విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటిస్తామని విద్యుత్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఏఈ రాజ్‌కుమార్ ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మడికొండ, ఏప్రిల్ 10 : ఈ నెల 23న విశ్వ హిందూ పరిషత్; భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించబోయే వీర హనుమాన్ శోభాయాత్ర కరపత్రాలను కాజీపేట మీడియా పాయింట్‌లో బుధవారం కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధనుంజయ్, అరవింద్, వినయ్, అరుణ్, విజయ్, లక్ష్మణ్, నాగార్జున, సిద్ధూ పాల్గొన్నారు.

త్వరలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

ఐనవోలు, ఏప్రిల్ 10: మండలకేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు నందనం సొసైటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తక్కళ్లపల్లి చందర్‌రావు తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం కార్యాలయం కోసం పలు భవనాలను పరిశీలించారు. పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, మాజీ సర్పంచ్‌లు పల్లకొండ సురేశ్, బరిగెల సదానందం ఉన్నారు.

ఉపాధ్యాయురాలి ఆత్మహత్యా యత్నం

- తోటి టీచర్ల వేధింపులే కారణమని వెల్లడి
- బుధరావుపేట మోడల్ స్కూల్‌లో ఘటన

చికిత్స పొందుతున్న ఉపాధ్యాయురాలు హారిక

ఖానాపురం, ఏప్రిల్ 10: మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్‌లో బుధవారం ఉపాధ్యాయురాలు ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. బాధితురాలు, సైన్స్ ఉపాధ్యాయురాలు హారిక తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నేళ్లుగా కొందరు ఉపాధ్యాయులు ఎగతాళి మాటలతో, అభ్యంతకర ఫొటోలు తీస్తూ మహిళా ఉపాధ్యాయినులను వేధిస్తున్నారు. దీంతో ఇటీవల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాం. వారు విచారణ చేసి ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించి సీనియర్ ఉపాధ్యా యుడికి ఎఫ్ఏసీ(ఫుల్ అడిషనల్ చార్జ్) ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి మహిళా ఉపాధ్యాయులను టార్గెట్ చేసి తీవ్రంగా వేధిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ కమిటీ బాధ్యులకు ఫోన్ చేస్తుండగా, తన అనుమతి లేకుండా కొందరు ఉపాధ్యాయులు ఫొటోలు తీసి క్లాస్ రూంలో ఫోన్ మాట్లాడుతున్నదని ఉన్నతాధికారులకు పంపించారు. దీంతో బుధవారం ఇదే విషయంపై